# వైభవంగా సీతారామ కల్యాణం



కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న నియోజకవర్గ ఇన్‌చార్జి కృష్ణమోహన్



రామన్నపేట గ్రామంలో లక్ష్మితిరుపతమ్మ గోపయ్యల కల్యాణం

**మార్టూరు/యద్దనపూడి:** పలు మండలాల్లో సీతారాముల కల్యాణం నిర్వహించారు. యద్దనపూడి మండలంలోని రాజుపాలెం గ్రామంలో కొలువైన సీతాలక్ష్మీ సమేత కోదండ రామాలయంలో శుక్రవారం సీతారాముల కల్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గత నాలుగు రోజులుగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ధర్మకర్త జాష్టి రవీంద్రబాబు దంపతులు కల్యాణంలో పాల్గొన్నారు.

**వైభవంగా వేణుగోపాలుడి కల్యాణం..**

మండలంలోని అనంతవరం గ్రామంలో వేంచేసి ఉన్న రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి కల్యాణం గురువారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. ప్రతి ఏటా వైశాఖశుద్ధ చతుర్దశి నాడు శాంతి కల్యాణం చేయటం ఆనవాయితీగా వస్తోంది. కల్యాణ క్రతువును నారాయణం శ్రీనివాసాచార్యులు, యాజ్ఞికులు రామ్‌గోపాల్ స్వామివారి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.

**వైభవంగా లక్ష్మితిరుపతమ్మ గోపయ్యల కల్యాణం..**

**వేటపాలెం:** మండల పరిధిలోని రామన్నపేట గ్రామంలో వేంచేసి యున్న లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్యస్వామి దేవస్థానం వద్ద లక్ష్మీ తిరుపతమ్మ కల్యాణ మహోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. కల్యాణ దంపతులను బీ శ్రీనివాసులు ధర్మపత్ని ఆదిలక్ష్మి ముందుగా గ్రామలో ఊరేగింపుతో దేవస్థానానికి చేరుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కల్యాణ వేదికపై అమ్మవారి కల్యాణ మహోత్సవం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్, జెడ్పీటీసీ బండ్ల తిరుమలాదేవి పాల్గొని పూజలు చేశారు.

**కల్యాణానికి హాజరైన ఆమంచి..**

**పర్చూరు (చినగంజాం):** మండలంలోని చెరుకూరు గ్రామంలో వేంచేసియున్న త్రివిక్రమ, అగస్తేశ్వరస్వామి వారి దేవస్థానం నందు శుక్రవారం నిర్వహించిన కల్యాణ మహోత్సవానికి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ శాసన సభ్యుడు ఆమంచి కృష్ణమోహన్ హాజరయ్యారు. కల్యాణ మహోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఆలయ మర్యాద పూర్వకంగా ఘనంగా సత్కరించారు. కొమ్మనబోయిన రవి ఇంటికి వెళ్లి స్థానిక నాయకులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఆయనతో పాటు సర్పంచ్ పీ సుబ్బారావు, మాజీ ఏఎంసీ చైర్మన్ జువ్వా శివరాం, వైస్ సర్పంచ్ గడ్డం గోపి, వైస్ ఎంపీపీ వీరయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు కే రవి, వాసు, సొసైటీ ప్రెసిడెంట్ వడ్ల ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి కే పిచ్చయ్య,కే సత్యనారాయణ, ఎడ్ల చిన్నయ్య, వై వెంకటస్వామి, కే వెంకట్రావు, కే రాజు, ఉప్పాలపాటి అనిల్, బండారు శ్రీను, కట్టా పున్నయ్య, ఎన్ ప్రసాద్, గొల్లపూడి సర్పంచ్ ఎర్రాకుల రామకృష్ణ, కారుముడి కిషోర్, సచివాలయ కన్వీనర్ రాజేష్,నవాబ్, గోపి, నాగరాజు నాయకులు పాల్గొన్నారు.

# పోలేరమ్మతల్లి తిరునాళ్లలో వెంకటేష్



పేరాలలో జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొన్న వెంకటేష్

**చీరాల:** చీరాల మండలం వాడరేవు గ్రామంలో శనివారం జరగనున్న పోలేరమ్మ తల్లి తిరునాళ్ల సందర్భంగా అమ్మవారిని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ దర్శించుకుని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తిరునాళ్ల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎరిపిల్లి రమణ, అక్కల శ్రీనివాసరెడ్డి, గడ్డం శ్రీను, ధోని రామిరెడ్డి, నాగరాజురెడ్డి, గాలిబురెడ్డి, రాజు నాగరాజు, మున్నంబాబురెడ్డి, పి.శ్రీనివాసరెడ్డి, ధోని పెద్దబాబు, మచ్చా సువార్త, పిక్కి నారాయణ, ప్రేమ్ చంద్రారెడ్డి, నర్రా బ్రహ్మారెడ్డి, ప్రసాద్, చావలి వాసు తదితరులు పాల్గొన్నారు. అలానే పేరాలలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి మహోత్సవాల్లో వెంకటేష్ పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, కౌన్సిలర్ గోలి జగదీష్, కొండ్రు బాబ్జి, శ్రీధర్, టి.రమేష్, చేబ్రోలు ఆదిశేష, తాటికొండ ఈశ్వర్ వేణుగోపాల స్వామి, చేబ్రోలు అవినాష్, వేముల వెంకటేష్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే సమీక్ష



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి

**చీరాల:** చీరాల నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, ఆర్డీవో సరోజిని శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి పనుల పురోగతిపై చర్చించారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్, ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్, ఎలక్ట్రికల్, మున్సిపల్ డీఈలు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యేను కలిసిన దివ్యాంగులు..**



వెంకటేష్‌ను కలుసుకున్న దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు రామయ్య

ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, ఆయన తనయుడు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌లను బాపట్ల జిల్లా వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు చల్లా రామయ్య శుక్రవారం చీరాలలో మర్యాదపూర్వకంగా కలిశారు. చీరాల నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగం కమిటీలు నియమించాలని కోరారు. త్వరలోనే కమిటిలను నియమిస్తామని వారు తెలిపారు. రాష్ట్రంలో పేద ప్రజలకు ఇచ్చే సంక్షేమ పథకాలు ఇలానే కొనసాగాలంటే 2024లో మళ్ళీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో చీరాల వైఎస్సార్ సీపీ దివ్యాంగుల నాయకులు మంకెన శ్యాంప్రకాష్, పెరికెల జోసెఫ్ తదితరులు ఉన్నారు.

# టైలర్ల శ్రేయోభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు



శంకుస్థాపన చేస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

**అద్దంకి:** టైలర్ల శ్రేయోభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతోందని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణ చైతన్య పేర్కొన్నారు. పట్టణంలోని ఒకటో వార్డులో శుక్రవారం టైలర్స్ యూనియన్ కమిటీ హాల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ పట్టణ అభివృద్ధితోపాటు చేతి వృత్తుల వారికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. ప్రభుత్వం ఇప్పటికే టైలర్ల కోసం ఒక పథకం ఏర్పాటు చేసి ఆదుకుంటుందని గుర్తు చేశారు. అదే విధంగా ఏదైనా సమస్య ఉంటే వెంటనే తన దృష్టికి తెస్తే పరిష్కరించేందుకు ముందుంటానన్నారు. సంక్షేమ పథకాలతో దూసుకుపోతున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మరలా వచ్చేలా అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ నాయకుడు కాకాని రాధాకృష్ణమూర్తి, సందిరెడ్డి రమేష్, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# నవరత్నాలతో నవశకం ప్రారంభం



కరపత్రం అందిస్తున్న ఇన్‌చార్జి ఆమంచి

**మార్టూరు:** సమాజంలోని అన్ని వర్గాల కోసం సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలతో అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతోందని పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. గడప గడపకు తన ప్రభుత్వం కార్యక్రమాల్లో భాగంగా ఆయన మండలంలోని మండలంలోని కోలలపూడి గ్రామంలో శుక్రవారం రాత్రి పర్యటించి స్థానికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ఎస్సీ కాలనీలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దివంగత నేత వైఎస్సార్, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు తాటి వెంకట్రావు మాజీ డెయిరీ చైర్మన్ ఉప్పల పాటి చెంగలయ్య, మండల కన్వీనర్ పఠాన్ కాలేషా వలి, మాజీ ఏఎంసీ చైర్మన్ జువ్వ శివ రాం ప్రసాద్ అనిల్, బాబూ నాయక్ రవిచండు గడ్డం మస్తాన్ వలి, సుగుణ రావు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# బాలలను ఆదరించాలి

**అద్దంకి:** నిరాదరణకు గురైన బాలలను ఆదరించి సహాయ సహకారాలు అందించాలని ప్రకాశం జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రోగ్రామ్ మేనేజర్ టీ రంగరావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని గుర్రాల కాలనీలో పేదకరికంతో మగ్గుతున్న చిన్న వయసులోనే తల్లిదండ్రులను కోల్పోయిన ఎనిమిది నెలల చిన్నారికి గుర్తించారు. మూడేళ్ల బాలిక తల్లి పుట్టిన రోజుల్లోనే రక్తహీనతతో మృతి చెందింది. వీరితోపాటు తండ్రుల నిర్లక్ష్యానికి గురైన నాయనమ్మ వద్ద పెరుగుతన్న ఎనిమిది నెలల బాలికను గుర్తించారు. ఎయిడ్స్ నియంత్రణ మండలి స్టేట్ ప్రోగ్రామ్ ఫీల్డ్ ఆఫీసర్ కే రవికుమార్, స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి ఎన్‌వీ ఎస్ రామ్మోహన్, మేదరమెట్ల హెల్ప్ టీపీ ప్రాజెక్టు డైరక్టర్ బీవి సాగర్, ఆ చిన్నా బాలికలకు నూతన వస్త్రాలు బహూకరించారు. ఇద్దరు చిన్నారులకు రాబోయే రోజుల్లో అన్ని విధాల చేయూతనిస్తానని సాగర్ చెప్పారు.

# అధికారులు నిర్లక్ష్యం వీడాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ వాసుబాబు

**కారంచేడు:** ప్రజా సమస్యలపై పాలకులు, అధికారులు చర్చలు జరపడానికి ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశం వాడివేడిగా ప్రారంభమైంది. శుక్రవారం మండల కేంద్రం కారంచేడు మండల పరిషత్ సమావేశ హాలులో ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. మేజర్ పంచాయతీగా ఉన్న కారంచేడుకు సంవత్సరానికి సుమారు రూ.1 కోటి నుంచి రెండు కోట్ల ఆదాయం ఉన్నా ఆ నిధులన్ని ఏమైపోతున్నాయో, దేనికి ఖర్చుచేస్తున్నారో తెలియని పరిస్థితి ఏర్పడిందని జెడ్పీటీసీ సభ్యురాలు యార్లగడ్డ రజనీశ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు యార్లగడ్డ అక్కయ్యలు గ్రామ కార్యదర్శి బెన్‌హర్ తీరును ప్రశ్నించారు. దీంతో అక్కడే ఉన్న కార్యదర్శి ప్రజా ప్రతినిధులతో దురుసుగా సమాధానం చెప్పాడు. వెంటనే స్పందించిన ఎంపీడీవో విజయలక్ష్మి కార్యదర్శి మాట్లాడాల్సిన తీరు సరికాదన్నారు. అతనిపై శాఖాపరమైన చర్యలకు ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తానన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు యార్లగడ్డ సుబ్బారావు, ఐనంపూడి వనజ, మండల కోఆప్షన్ మెంబర్ ముల్లా నూర్‌అహ్మద్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఎన్ మధన్‌మోహన్‌శెట్టి, తహసీల్దారు ఎస్ వెంకటరత్నం, ఎంపీడీవో డీ విజయలక్ష్మి, సీడీపీవో టీ ఝాన్సీ, ఎంఈవో సత్యనారాయణ, పీఆర్ ఏఈ రామచంద్రుడు, డాక్టర్ శాలినీ, డాక్టర్ స్రవంతి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన

**చినగంజాం:** సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇంకొల్లు సీఐ వీ సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక సోపిరాల సెంటర్‌లో ఆయన స్థానిక ప్రజలతో మమేకమై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ నేరాలు సమాజంలో విపరీతంగా పెరిగి పోయాయని, సెల్ ఫోన్‌కు మెసేజ్ పంపడం ద్వారా వారి సమాచారాన్ని మొత్తం చోరీ చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఎస్సై కే సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా మహాలక్ష్మమ్మ తిరునాళ్లు

**మేదరమెట్ల:** కొరిశపాడు మండలంలోని పమిడిపాడు గ్రామంలో కొలువైయున్న మహాలక్ష్మమ్మ, భూలోకమ్మ తల్లుల 39వ వార్షిక తిరునాళ్లు శుక్రవారంతో ముగిశాయి. గత నెల 27వ తేదీన ప్రారంభమైన తిరునాళ్లు ముగిశాయి. తిరునాళ్ల సందర్భంగా అమ్మవార్లకు పొంగళ్లు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవార్లను పూజించారు. కార్యక్రమంలో భాగంగా కోలాటం వంటి సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఆకట్టుకున్నాయి.

## ప్రజాప్రతినిధులు సమావేశానికి హాజరవ్వాలి



మాట్లాడుతున్న జిల్లా రైతు అధ్యక్షుడు పేరయ్య

**బల్లికురవ:** మూడు నెలలకొకసారి జరిగే మండల సమావేశానికి వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు హాజరైతేనే గ్రామంలోని సమస్యలు పరిష్కారానికి నోచుకుంటాయని బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు, సంతమాగులూరు ఎఎంసీ వైస్ చైర్మన్ చింతల పేరయ్య అన్నారు. శుక్రవారం స్థానిక పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మీ అధ్యక్షత మండల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పేరయ్య మాట్లాడుతూ సమావేశం నోటీసులు అందుకుని అధికారులు ప్రజాప్రతినిధులు గైర్హాజరు కావటంపై అసహనం వ్యక్తం చేశారు. వ్యవసాయాధికారిని ఎస్వీపీ కుమారి మాట్లాడుతూ పీఎం కిసాన్ పెట్టుబడి సాయం పొందేందుకు 9650 మంది రైతులు ఈకేవైసీ చేయించుకోవాల్సి ఉండగా ఇంకా 15 శాతం మంది ఈకేవైసీ చేయించుకోలేదని తక్షణమే చేయించుకోవాలని కోరారు.సమావేశంలో ఎంపీడీవో సీహెచ్ కృష్ణ, జెడ్పీటీసీ చింతల అంజలి, మండల ఉపాధ్యక్షుడు ఐవీ సుబ్బారెడ్డి, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు హనుమంతరావు, గిరినాయక్ ఇన్‌చార్జి ఎంఈవో కేబీ వెంకటేశ్వరరావు, ఈవోఆర్డీ సీతామహాలక్ష్మి , ఐసీడీఎస్ సీడీపీవో సుధ, ఏఈ దుర్గా రమేష్ పాల్గొని మాట్లాడారు.

## మనోవిజ్ఞానానికి సమ్మర్ క్యాంప్

**అద్దంకి రూరల్:** విద్యార్థులకు మనోవిజ్ఞానాన్ని, సృజనాత్మకతను దోహద పడేలా సమ్మర్ క్యాంపు నిర్వహించడం అభినందనీయమని అద్దంకి సబ్ పోస్టుమాస్టర్ ఆర్‌వీ రాఘవరావు అన్నారు. శుక్రవారం స్థానిక ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో జనవిజ్ఞాన వేదిక, యూటీఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్‌వీ రాఘవరావు మాట్లాడుతూ విద్యార్థులకు వత్తిడిలేని విజ్ఞానాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో తంగా శ్రీనివాసరావు, నాయకులు కె కుమార్, పూర్ణ, బీవీ రత్నం, దామా రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.